

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

01 డిసెంబర్,2024 ఆదివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### నిర్లక్ష్యం వహిస్తే

# కఠిన చర్యలు




**భువనగిరి -నవభూమి:** ప్రభుత్వ వసతిగృహాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్ట ర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం గురుకుల, ప్రభుత్వ వసతి గృహాల వార్డెన్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాల వి ద్యార్థులకు అందించే భోజనం నాణ్యత ప్రమాణాలతో ఉండాలన్నారు. నిత్యం వడ్డించే ఆహారం శుచి, శుభ్రత ఉండేవిధంగా వంట సిబ్బంది, వారి సహాయకులు పాటించాలన్నారు. ఎలాం టి అలసత్వం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. వంట చేసేందుకు సేకరించే కూరగాయలు, ఆకుకూరలు, నూ నె,పిండి, పప్పులు తదితర ఆహార పదార్థాలు శుభ్రంగా ఉండే ట్లు చూడాలన్నారు. నిల్వ చేసే కూరగాయలను గాలి, వెలుతు రు ఉండే ప్రాంతంలో భద్రపర్చాలన్నారు. వంట కార్మికులు పరిశ్రభతను పాటించాలన్నారు. వంట చేసే సామగ్రిని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలన్నారు. ఈగలు, దోమలు, బొద్దింకలు లేకుండా వంట గది, భోజనశాలను శుభ్రం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు అన్నం వడ్డించేటప్పుడు తలకు వస్త్రం (టోపి), చే తులకు గ్లౌజులు వేసుకొని కాళ్లు, చేతుల గోళ్లు ఉండకూడదన్నా రు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, స్థాని క సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా వైద్యాధికారి మ నోహర్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ అధికారి జ్యోతిర్మయి, ఫుడ్ సేఫ్టి అధికారి ఎం.సుమన్‌కల్యాణ్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

'రైతు పండుగ'కు సీఎం సందేశం 'రైతు పండుగ'లో భాగంగా శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశం ఇవ్వనున్నట్లు కలెక్టర్ హనుమంతరావు తెలిపా రు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ 'రైతు పం డుగ' కార్యక్రమంలో వివిధ అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రదర్శనలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాలోని ఒక్కో రైతు వేదికలో 100మంది రైతులు పాల్గొనేలా చర్యలు చేపట్టాలన్నారు. దృశ్య, శ్రవణ మాధ్యమాల ద్వారా రైతులు వీక్షించేందుకు ఏర్పాటు పూర్తి చేశామన్నారు.

గ్రామీణ పాఠశాలలను దత్తత తీసుకోవాలి భువనగిరి టౌన్: రోటరీ క్లబ్ తదితర స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ గ్రామీణ పాఠశాలలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. రోటరీక్లబ్ సభ్యుడు జూలూరు కృష్ణమూర్తి సమకూర్చిన సైకిళ్లను భువనగిరి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరిలో ఆయన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులను ప్రోత్సహిస్తే భవిష్యత్‌లో దేశానికి ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. రోటరీక్లబ్ జిల్లా గవర్నర్ శరత్‌బాబు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు రోటరీక్లబ్ అతిపెద్ద ప్లాట్‌ఫామ్ అన్నారు. 50 మంది బాలికలకు సైకిళ్లను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కరిపే నర్సింగరావు, కె.సత్యనారాయణరెడ్డి, డిప్యూటీ గవర్నర్ ఎస్.నర్సింహయాదవ్, అసిస్టెంట్ గవర్నర్లు శెట్టి బాలయ్యయాదవ్, వై.వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపల్ పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ

# పాఠశాలల బంద్ సంపూర్ణం

◆ విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోని అధికారులు:ఎస్ఎఫ్ఐ నేతలు




**మిర్యాలగూడ నవంబర్ 30:-**విద్యార్థుల ప్రాణాలు పోతున్న రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి, అధికారులు పట్టించుకోవడంలేదని వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన, నల్లగొండ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ అన్నారు. శనివారం రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాల బంద్ లో భాగంగా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని పాఠశాలలు బంద్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాసిరకం కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు. గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురవుతున్నారన్నారు. వరుస ఘటనలపై సిఎం బాధ్యత వహించాలన్నారు. ఫుడ్ పాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల మధ్యాహ్న భోజనం మెనూ పెంచాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతమైందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి న్యూమన్ ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, అఖిల్, బన్నీ, బిస్మిల్లా, సూర్య, సైదులు, కార్తీక్ పాల్గొన్నారు.

# గురుకులాల,వసతి గృహాలను తనిఖీ





# సాగు ప్రాజెక్టులు పూర్తిచేసి సాగునీరందిస్తాం



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



**తిరుమలగిరి,నవభూమి,నవంబర్30,:**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత లయన్ రేవూరి రమణారెడ్డి డిస్టిక్ జిఎస్టి కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం రోడ్డులో వలస జాతుల వారు గుడిసెలు వేసుకొని వివిధ చేతివృత్తులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు చలికాలం తీవ్రత చలి ఎక్కువగా ఉన్నందున వారికి చెద్దర్లు అవసరమని గ్రహించి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒక 20 కుటుంబాలకు దుప్పట్లు( బ్లాంకెట్స్) పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేశ్ కార్యదర్శి గణేష్ ,ట్రెజరర్ డాక్టర్ రమేష్ ,జలగం రామచంద్రన్ గౌడ్, పద్మా రెడ్డి, కృష్ణమాచారి, అయిత శ్రీనివాస్ ,లక్ష్మణ్ ,గిరి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## 8న సైన్స్ టాలెంట్ టెస్ట్



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 30:–** అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిసెంబర్ 8న సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించ నున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులకు మాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ విభాగాలలో ఒక్కో సబ్జెక్టుకు 20 మార్కుల చొప్పున మొత్తం 60 మార్కులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి కలిగిన విద్యార్థులు డిసెంబర్ 7 సాయంత్రం 5గంటల లోపు మిర్యాలగూడలోని లోటస్ హై స్కూల్ ఫ్లైఓవర్ పక్కన పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. డిసెంబర్ 8న ఉదయం 10 గంటల నుండి 11:30 గంటల వరకు లోటస్ పాఠశాలలో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, గెలుపొందిన విద్యార్థులకు డిసెంబర్ 13న అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే వర్ధంతి సభలో ప్రముఖుల చేత బహుమతి ప్రధానం ఉంటుందని తెలిపారు. వివరాలకు కందుకూరి సుదర్శన్ సెల్ నెంబర్ 9848239275 ను సంప్రదించవచ్చని తెలిపారు

# గురుకులాలు,వసతి గృహాలను తనిఖీ

- తనిఖీ నివేదిక జిల్లాకలెక్టర్‌కు అందిస్తాం
- డిఎస్పి రాజశేఖర్ రాజు,తహసీల్దార్ హరిబాబు











**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 30:–** మిర్యాలగూడ డివిజన్ లోని 11 గురుకుల పాఠశాల, కళాశాల, సాంఘిక సంక్షేమ వసతిలను తనిఖీ చేసినట్టు డిఎస్పి కె.రాజశేఖర్ రాజు, తహసీల్దార్ ఎన్.హరిబాబు తెలిపారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కలెక్టర్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆదేశాలతో డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో మండల స్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించారని నివేదిక జిల్లా కలెక్టర్ కుశమర్పిస్తున్నట్టు తెలిపారు. తాము మిర్యాలగూడ పట్టణం, మండలంలోని శ్రీనివాస్ నగర్ ఎంజెపిబిసి గురుకులాల, అవంతిపురం కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం, పట్టణంలోని అశోక్ నగర్ ఎస్సి, ఎస్టీ, బిసి సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసినట్టు తెలిపారు. దాదాపు అన్ని సంక్షేమ హాస్టల్స్, గురుకులాల్లో కనీస సౌకర్యాలు ఉన్నాయని, ఎస్సి బాలికల వసతి గృహంలో పడుకునేందుకు ఇబ్బంది ఉందని తెలిపారన్నారు. ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలలో డార్మెటరీ సౌకర్యం లేదని తెలిపారు. వాచ్యతండలోని హాస్టల్ లో తగు విధంగా నీటి సౌకర్యం లేదని విద్యార్థులు చెప్పారని తెలిపారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వార్డెన్లు లేకుండా విద్యార్థిని, విద్యార్థులతో విద్యా బోధన, సౌకర్యాలపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని వారు తెలిపారు. శాంతి భద్రతలు, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అవసరముంటే 100 కు గాని 108కు సమాచారమందిస్తే చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. విద్యాసంస్థల్లో సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరామన్నారు. తనిఖీల్లో మిర్యాలగూడ మండల పరిషత్ ప్రత్యేక అధికారి బి. దేవ్ సింగ్, టూ టౌన్ సిఐ పి.నాగార్జున, ఇన్చార్జి ఎంపీడీఓ మాతంగి రమేష్, ఎంఈఓ ఎల్. బాలునాయక్ లున్నారు.

# మిర్యాలగూడలో సాగు ప్రాజెక్టులు పూర్తిచేసి సాగునీరందిస్తాం

- దున్నపోతులగండి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 30:–** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేసి రైతాంగానికి సాగు, తాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలంలో నిర్మాణ దశలో ఉన్న దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శనివారం పరిశీలించారు. దున్నపోతుల గండి లిఫ్టును త్వరితగతిన పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ ప్రాజెక్టు అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. వచ్చే ఏడాదిలోగా రైతులందరికీ సాగు నీరు అందించడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్లు కూడా ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా వారికి నిధుల కొరత లేకుండా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డిల సహకారంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని కాంట్రాక్టర్లకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.










# దేశాభివృద్ధికి శాస్త్రీయ దృక్పథమే సరైన మార్గం:డాక్టర్ రాజు



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 30:–** దేశాభివృద్ధికి సామాజిక అభివృద్ధికి శాస్త్రీయ దృక్పథమే సరైన పరిష్కార మార్గమని సామాజికవేత్త డాక్టర్ జె.రాజు అన్నారు. శనివారం స్థానిక మిర్యాలగూడ ప్రకాష్ నగర్ లోని నీరజ పాఠశాలలో రాజ్యాంగ పరిచయం శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై జన విజ్ఞాన వేదిక నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన విద్యారంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్న సమాజంలో ఇప్పటికీ మూఢనమ్మకాలు పట్టిపీడిస్తున్నాయని వి ద్యావేత్తలు శాస్త్రజ్ఞులు స్పందించి దేశంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఆహారపదార్థాల విషయంలో అనేక అపోహలు అనుమానాలు ఉన్నాయని వంకాయ తిన్న ఆపిల్ తిన్నా రెండు సమానమేనని ఏ రకమైన కూరగాయలు గాని మనిషికి హాని చేయవన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, రాష్ట్ర నాయకులు జె.కొండల్రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ సైదులు, డైరెక్టర్ రమేష్, మట్టయ్య, సీనియర్ లెక్చరర్ రాపోలు శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు నాగు, శ్రీను, వంశీ, శృతి, తేజస్విని, రమణ, షాహీన్, రమాదేవి పాల్గొన్నారు.

# సంక్షేమ వసతిగృహాల్లో ఎలుకలా!!!

## సంక్షేమాన్ని పట్టించుకోకుంటే ఆందోళనలు

## బిజేపి నేత మదన్

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 30:–** ఎస్సి ఎస్టీ, బిసి సంక్షేమ వసతి గృహాలలో ఎలుకలుండటం దారుణమని బిజెపి ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం మదన్ మోహన్ విమర్శించారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ వసతి గృహాలలో కనీససౌకర్యాలు లేవని నాసిరకం ఆహారమందిస్తున్నారని ఆరోపించారు. నాణ్యమైన ఆహారమందించనందుకు తరచు విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆరోపించారు. వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన సేవలందించే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఆయన వెంట ఓబీసీ ప్రచార కార్యదర్శి చిలుకూరు శ్యాం, నియోజకవర్గ కన్వీనర్ సైదులు, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొడ్డు సోములు, యాదగిరి, వి. కొండలు, వై.నాగరాజు, జిల్లా నాయకులు బంటు గిరి, యువజన మోర్చ నాయకులు అజయ్, మనిలాల్ నాయక్ లున్నారు.




# పాలమూరు రైతు పండుగకు మిర్యాలగూడ వెళ్లే బస్సుకు జెండా ఊపి పంపిన ఎమ్మెల్యే బిఎల్ఆర్






**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 30:–**పాలమూరులో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహిస్తున్న రైతు పండుగ మహాసభకు బయలుదేరుతున్న రైతుల బస్సుని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.దేవ్ సింగ్, మండల వ్యవసాయ అధికారులు డి. సైదానాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి.రామలింగయ్య, బెజ్జం సాయి, బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

# వండాకే దొడ్డవుతోంది

**భువనగిరి –నవభూమి:** మెత్తటి అన్నం, కలుషిత ఆహారం నేడు విద్యారంగానికి తలనొప్పిగా మారిన ప్రధాన అంశాలు. రాష్ట్రంలో ఎక్క డో ఒకచోట ప్రతిరోజూ ఇలాంటి ఘటనలు వెలుగు చూస్తున్నాయి. అలాగే ఉమ్మడి జిల్లాలోనూ ఈ తరహా సన్నివేషాలు నిత్యకృత్యమవుతున్నాయి. ఉన్నత భవిష్యత్, చదువుపై మమకారంతో వేలాదిమంది విద్యార్థులు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్నారు. ఈ తరహా విద్యార్థుల్లో పేదలే అధికంగా ఉన్నా రు. అయితే చదువు ఎలా ఉన్నప్పటికీ ఆకలి తీర్చే అన్నం మాత్రం విద్యార్థులకు పరీక్షగా మారుతోంది. కొన్ని హాస్టళ్లు, పాఠశాలల్లో ఉడికీ ఉడకని అన్నం వడ్డిస్తుండగా మరికొన్నింటిలో మెత్తటి అన్నంతోనే విద్యార్థు లు సరిపెట్టుకోవాల్సి వస్తోంది. కాగా గతంలో కూరలు, సాంబార్‌పైనే అధిక ఫిర్యాదులు ఉండగా ప్రస్తుతం అందుకు భిన్నంగా వాటి ప్రస్తావన లేకుండానే కేవలం అన్నంపై మాత్రమే ఫిర్యాదులు వెల్లువెత్తుతుండడం గమనార్హం. ఈ తంతులో కీలకంగా మారిన బియ్యం నాణ్యతపైన అనుమానాలు తలెత్తుతున్నాయి. కానీ ప్రభుత్వం సరఫరా చేస్తున్న బి య్యం నాణ్యతపై అధికారులు, అన్నం వండే ఏజెన్సీల మధ్య భిన్న వాదనలు తలెత్తుతున్నాయి. వాస్తవం ఏదైనప్పటికీ విద్యార్థులు మాత్రం అర్ధాకలితో ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయనేది మాత్రం వాస్తవం.



# తెలంగాణను కాపాడుకునేందుకు పోరాటం



**భువనగిరి –నవభూమి:** కేసీఆర్ నేతృత్వం లో మరోమారు కాంగ్రెస్ దుష్టపాలనపై పోరాడేందుకు బీఆర్ఎస్ శ్రేణుల సిద్ధం కావాలని ఆ పార్టీ ఎమ్మెల్సీ, దీక్షా దివస్ జిల్లా ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. శు క్రవారం భువనగిరిలో నిర్వహించిన బీఆర్ఎస్ దీక్షా దివ్‌సలో ఆయన మాట్లాడారు. 2009, నవంబరు 9న కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష ఫలితంగానే అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబరు 9న తెలంగాణ ఏర్పాటు పై అనుకూల ప్రకటన చేసిందని, కానీ ఆంధ్ర నాయకులనుంచి వచ్చిన ఒత్తిడితో మరుసటి రోజే ప్రకటనను ఉపసంహరించుకున్నద ని ఆరోపించారు. అయినప్పటికీ కేసీఆర్ సాగించిన పోరాటాల ఫలితంగా తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం 2014లో తెలంగాణ ను ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే పదేళ్ల పాలనలో కేసీఆర్ తీర్చిదిద్దిన బంగారు తెలంగాణను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసం చేస్తోందని విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబు డైరెక్షన్‌లోనే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని విమర్శించా రు. బీఆర్ఎస్ కార్యకర్తలు కేసులకు భయపడరని, వారి ఒంటినిండా ఉద్యమస్ఫూర్తి ఉందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటేందుకు నాయకులు,కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు.పార్టీని వీడిన వాళ్లంతా మోసగాళ్లు : కంచర్ల బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పదేళ్లపాటు పదవులు అనుభవించి ఎన్నికల్లో ఓడిన వెంటనే పార్టీని వీడిన నాయకులందరూ మోసగాళ్లని, వారందరికీ పార్టీ కార్యకర్తల ఉసురు తగులుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గొం గిడి సునీత మహేందర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడు తూ కేవలం కేసీఆర్ రగిలించిన ఉద్యమాలతోనే తెలంగాణ రాష్ట్రం ఆ విర్భవించిందని, అదే స్ఫూర్తితో నేటి మోసపూరిత కాంగ్రెస్ పాలనపై పోరాడుదామని, ఇందుకు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను వేదికగా మలుచుకోవాలన్నారు. ముందుగా అమరవీరుల స్మారకస్థూపం వద్ద నివాళు లర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, గొంగిడి మహేందర్‌రెడ్డి, జిల్లా రైతుబంధు, మునిసిపల్ మాజీ చైర్మన్లు కొలుపుల అమరేందర్, ఎనబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్ష కార్యదర్శులు ఏవి కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాసరెడ్డి, మా జీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి సై

**నల్లగొండ–నవభూమి:** పంచాయతీ ఎన్నికలు జనవరిలో నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుండడం తో గ్రామాల్లో సందడి నెలకొంది. తొలుత పంచాయతీలు, ఆతర్వాత మండల, జిల్లా పరిషత్ పాలకవర్గాలకు ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించడంతో ఆశావహుల్లో ఆనందం కనిపిస్తోంది. పది నెలలు గా పంచాయతీలకు, ఆరు నెలలుగా పరిషత్‌లకు పాలకవర్గాలు లేకపోవడంతో పాలన ప్రత్యేకాధికారుల చేతుల్లోకి వెళ్లింది.పంచాయతీల పాలకవర్గాల గడువు తీరడం తో కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వచ్చే నిధులు నిలిచాయి. పాలకవర్గాలు ఉంటేనే కేంద్రం నిధులను విడుదల చేస్తుంది. దీంతో ప్రస్తుతం పల్లెల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేం ద్రంనుంచి నిధుల విడుదలకు బ్రేకులు పడ్డాయి. జనవరిలో సంక్రాంతి పర్వదినం తరువాత పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలచేసేలా రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుండడం తో ఆశావహులు పరుగులు పెడుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని మూడు జిల్లా పరిషత్‌లు, 73 జడ్పీటీసీ స్థానాలు, 73 మండల పరిషత్‌లు,1,740గ్రామపంచాయతీలు ఉన్నాయి. తొలుత పం చాయతీ పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభు త్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో రాజకీయ సందడి మొదలైంది.రిజర్వేషన్లపై ఉత్కంఠ బీసీలకు రిజర్వేషన్ పెంచుతామని శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అయితే సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించకూడదు. దీంతో బీసీ రిజర్వేషన్లను తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ డిసెంబరు 10వ తేదీలోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.